రైతు బజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో కిలో కూరగాయల ధరలు. టమోట రూ.31, వంకాయ రూ.55, బెండకాయ రూ.55, పచ్చి మిర్చి రూ.28, బజ్జీమిర్చి రూ.60, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.26, బీన్స్ రూ.95, క్యారెట్ రూ.47, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.37, చిక్కుడు కాయ రూ.90, గోరు చిక్కుడు రూ.45, బీట్‌రూట్ రూ.40, క్యాప్సికం రూ.75, ఆలుగడ్డ రూ.38, కీర రూ.23, దోసకాయ రూ.33, సొరకాయ రూ.25, పొట్లకాయ రూ.23, కంద రూ.65, ఉల్లిపొరక రూ.65, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.80, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.105. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కార్తీక పూజలు

● బాలానగర్‌లో ముస్తాబైన ఆలయాలు


కార్తీక దీపోత్సవంలో మహిళలు

బాలానగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఈనెల 1వ తేదీ నుంచి కార్తీక మాసం మొదలు కావడంతో శివాలయాలు, వెంకటేశ్వర స్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. కార్తీక మాసంలో శివ కేశవులకు పూజలు చేస్తే పుణ్యం వస్తుందని పురాణాల్లో ఉంది. బాలానగర్ సాయినగర్‌లోని భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం, వెంకటేశ్వరా స్వామి విగ్రహం, సాయినాగేంద్ర ఆలయం, ఫతేనగర్ శివాలయం 40 ఏళ్ల చరిత్ర ఉన్న భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం, భరత్‌నగర్‌లోని హరిహరాక్షేత్రం, కేపీహెచ్‌బీ కాలనీ బస్టాపు వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి, రోడ్ నెంబర్-3 లోని శివాలయం, బాలానగర్ ప్రధాన రహదారిపై ఉన్న అతిపురాతన శివాలయం, ఓల్డుబోయినపల్లి సర్వధామన గర్‌లోని వెంకటేశ్వరా ఆలయం తదితర ఆలయాలు కార్తీక మాస పూజలకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు సిద్ధం చేశారు.

పాపాలు తొలిగిపోతాయి



కార్తీక మాసం శివకేశవులకు ప్రీతికరమైన మాసం కావడం వల్ల అందరి దేవతలు ఆశీస్సులు లభిస్తామని కార్తీతక పురాణం చెబుతోంది. ఈ మాసంలో 30 రోజులు నిష్ఠగా ఉంటే ఎంతో పుణ్యం లభిస్తుంది. కార్తీక మాసంలో ఆధ్యాత్మిక ఫలాలను పొందడమే కాకుండా అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. అందుకే కార్తీక మాసానికి ఇంత విశిష్టత ఉందని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి.

- దోర్బల కాశీనాథశర్మ, కనకదుర్గ, కాళికాదేవి ఆలయ అర్చకులు, ఫతేనగర్

పూజలకు ఏర్పాట్లు చేశాం



కూకట్‌పల్లి నియోజవకర్గం భరత్‌నగర్‌లోని శక్తి కేంద్రం, హరిహర క్షేత్రంలో శనివారం నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగే కార్తీక పూజలకు ఏర్పాట్లు చేశాం. ఉదయం సాయంత్రం ఆలయానికొచ్చే భక్తులు ప్రశాంత వాతారవణంలో దీపారాధన చేసుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించాం.

- పట్లోళ్ల నాగిరెడ్డి, హరిహర క్షేత్రం, ఆలయకమిటీ చైర్మన్

ట్రాఫిక్ నిబంధనలు
మీ క్షేమం కోసమే..

- ఉల్లంఘిస్తే చర్యలు
- ట్రాఫిక్ సమస్యలుంటే 9490617245 కు ఫోన్ చేయొచ్చు
- బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్



ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగిస్తే ఒక్కోసారి ప్రాణాలే కోల్పోయే ప్రమాదం ఉంటుంది. మద్యం తాగి వాహనం నడిపినా, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేసినా చట్టరీత్యా చర్యలు ఉంటాయి. శుక్రవారం బాలానగర్ ట్రాఫిక్ సీఐ ఎస్.సురేశ్ ట్రాఫిక్ నిబంధనలు, బాలానగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు తదితర వివరాలను ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

- బాలానగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి)

బాలానగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది ఎంత మంది?

బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీఐ, ఎస్సై, ఇద్దరు ఏఎస్సైలు, 19 మంది కానిస్టేబుల్లు విధులు నిర్వహిస్తున్నారు.

ఈ మూడు నెలల్లో ఎన్ని కేసులు నమోదయ్యాయి?

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు సిబ్బందితో కలిసి అన్ని ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నాం. నో ఎంట్రీ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవ్ చేయడం, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తే చలానాలు వేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తున్నాం. ఈ మూడు నెల్లో సుమారు 2,500 కేసులు నమోదు చేశాం. మొత్తం 150 వరకు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశాం. వీరిని కోర్టులో ప్రొడ్యూస్ చేయగా అందరూ రూ.2500 ఫైన్ చెల్లించారు. మైనర్లకు కూడా వాహనాలు ఇవ్వకూడాదని అవగాహన కార్యక్రమాలో తల్లి తండ్రులకు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నాం. ఈ మూడు నెలల్లో 10 మంది మైనర్లు ద్విచక్రవాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని, వారి తల్లి తండ్రులను కోర్టులో హాజరు పరిచి, తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ చేశాం.

ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఫతేనగర్ బ్రిడ్జి, ఫతేనగర్ ఓల్డు ఎయిర్‌పోర్టు రోడ్డు, డీ మార్ట్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నాం. డీ మార్ట్ నుంచి ఐడీపీఎల్ వరకు ఫుట్‌పాత్‌ను తొలగించి రోడ్లు వెడల్పు చేస్తే ట్రాఫిక్‌కు అంతరాయం ఉండదని భావించి అధికారులకు సమస్యను వివరించాం. సీఆర్‌ఎంపీ రోడ్డు పనులు డిసెంబర్‌లో మంజూరవుతాయని, అప్పుడు ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. భరత నగర్ మార్కెట్ వద్ద వన్‌వే చేసి ట్రాఫిక్ సమస్యను కొంత మేర అదుపు చేశాం. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తున్న వారిని పట్టు కునేందుకు 6 చోట్ల కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ద్వార నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి చలాన్లు వేస్తున్నాం.

వాహన దారులకు మీరిచ్చే సలహాలు, సూచనలు?

అర కిలోమీటరైనా సరే వాహనంతో బయటకు వచ్చినప్పుడు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇళ్లకు చేరాలనేదే మా ముఖ్య ఉద్దేశం. వాహనదారులకు స్నేహితుడిగా, శ్రేయోభిలాషిగా సలహా ఇస్తున్నా. ట్రాఫిక్ ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే బాలానగర్ ట్రాఫిక్ సీఐ 9490617247, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ 9490617245 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు.

దీపావళి శుభాకాంక్షలు



ఫతేనగర్‌కు చెందిన సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు, ప్రొటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారీ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

- బాలానగర్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి)

ఎంపీ ఈటలకు..


ఈటలకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్ యాదవ్

అల్లాపూర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బీజేపీ మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పులగొల్ల శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందజేశారు. బీజేపీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్, అంకిత్‌సింగ్, సైదులు, శ్రవణ్ పాల్గొన్నారు.

● ఓల్డుబోయినపల్లి: ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకుడు తిరుపతియాదవ్ శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

● పీసీసీ అధ్యక్షుడికి..



కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- బాలానగర్, నవంబరు1(ఆంధ్రజ్యోతి)

కార్పొరేటర్ ముద్దంకు..



ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్‌ను బీఆర్‌ఎస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దున్నతో ఉన్న ఫొటోను జ్ఞాపికగా అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- ఓల్డుబోయినపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి)

ఉత్సాహంగా రన్‌ఫర్ యూనిటీ


చిన్నారులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చిత్రంలో మాధవరం కాంతారావు


రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమంలో కాంతారావు, పోలీసులు, యువత

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ క్రాస్‌రోడ్డు వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై దేశం అంతా ఐక్యంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నినాదాన్ని కూకట్‌పల్లిలో మాధవరం కాంతారావు ముందుకు తీసుకెళ్తున్నారని, ఈ కార్యక్రమంలో తాము పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. 2 కిలో మీటర్ల పాటు జరిగిన రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమంలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ వందలాది మంది పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులను మెచ్చుకొని, వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రవికుమార్ యాదవ్, మల్లారెడ్డి, నరేష్, శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ, వల్లభాయ్‌పటేల్‌కు నివాళి


ఇందిరాగాంధీ, వల్లభాయ్ పటేల్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


కేపీహెచ్‌బీలో శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఓల్డుబోయినపల్లి/ కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ వర్ధంతి, వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బోయిన్‌పల్లి ఆర్ఆర్‌నగర్‌లోని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నివాసం వద్ద ఇందిరాగాంధీ, వల్ల భాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంతరెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, కూకట్‌పల్లి టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ పటేల్ నగర్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మండది శ్రీనివాసరావు, తదితరులు


మూసాపేట్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తూము శైలేష్‌కుమార్, పంచశీల శ్రీనివాస్, నోముల శంకర్, శ్రీనివాస్ చారి, సప్పిడి శ్రీనివాస్‌రావు

నేడు బీసీ కులగణన సమావేశం

బాలానగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు, పెద్దలతో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ బీసీ నాయకులు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ సమావేశం కొంపల్లి సినీ ప్లానెట్ వెనుక ఉన్న కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుందని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మల్కాజిగిరి జిల్లాకు చెందిన బీసీ సంఘాల నాయకులు, కుల పెద్దలు, పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

మూసాపేట్ సర్కిల్ డీసీ పోస్టుకు తీవ్ర పోటీ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ డీసీ పోస్టుకు తీవ్ర పోటీ నెలకొంది. గతనెలలో అడప రమేష్ ఉద్యోగ విరమణ చేయడంతో ఈ పోస్టు కోసం జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న అరడజను మంది పోటీ పడుతుండగా.. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి డీసీ పోస్టు ఖాయమైందనే వార్త వినిపిస్తోంది. ఆయనకు సీఎంవో కార్యాలయం నుంచి భరోసా ఇవ్వడంతో బల్దియా ఉన్నతాధికారులు ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే సికింద్రాబాద్, బేగంపేట్, కాప్రా సర్కిళ్లలో పనిచేస్తున్న వారు జీహెచ్‌ఎంసీ ప్రధాన పౌరురాలు, స్థానిక ప్రజాప్రతినిధి, అధికార పార్టీ ఇన్‌చార్జి నుంచి కూడా తమదైనశైలిలో పావులు కదుపుతున్నారు. మూసాపేట్ సర్కిల్‌కు వచ్చే వ్యక్తి కూకట్‌పల్లి నియోజకవర్గ ఎన్నికల అధికారి, జోన్ ఎస్‌టీఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్) బాధ్యతలు కూడా ఉండడంతో దీనిపై అరడజనుకు పైగా కన్నేశారు. ప్రస్తుతం పోటీ పడుతున్న అధికారులు గతంలో వివిధ సర్కిళ్లలో పనిచేసిన, చేస్తున్న వారే కావడంతో ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలో అర్థం కాక బల్దియా కార్యాలయంలోని ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్కంఠకు తెరదించుతూ అధికారికంగా డీసీని నియమిస్తారని ఓ అధికారి తెలిపారు.

గోల్ఫ్ ఆడిన గవర్నర్ జిష్ణు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (టీపీజీఎల్) ట్రోఫీని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆవిష్కరించారు. శుక్రవారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ కోర్సులో జరిగిన ఈ లీగ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొద్దిసేపు సరదాగా గోల్ఫ్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ గోల్ఫ్ ట్రోఫీ తెలంగాణ ప్రాచీన వారసత్వానికి ప్రతీకగా ఉందని నిర్వాహకులకు కితాబు ఇచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలాన్ని సుందరీకరించి అద్భుతంగా గోల్ఫ్ లీగ్‌ను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లీగ్‌లో పాల్గొంటున్న 16 జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నుంచి నవంబరు 30వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో రిథిమకు రెండు స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): నగరానికి చెందిన యువ పవర్‌లిఫ్టర్ గంగపుత్ర రిథిమ ప్రపంచ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. శంషాబాద్‌లో రెండ్రోజుల పాటు జరిగిన జాతీయ డబ్ల్యూపీసీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రిథిమ రెండు స్వర్ణాలు కొల్లగొట్టింది. విద్యానగర్‌కు చెందిన రిథిమ, సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల విద్యార్థి. జాతీయ పోటీల్లో రిథిమ డెడ్‌లిఫ్ట్‌లో 140కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 62.5కిలోల బరువెత్తి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. మొత్తంగా ఆమె రెండు విభాగాల్లోనూ కలిపి 202.5కిలోల బరువెత్తింది. రిథిమను తెలంగాణ డబ్ల్యూపీసీ పవర్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు ఇంటూరి రేఖ, కోచ్ విక్రమ్ అభినందించారు.

పెన్షనర్ల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్

హైదరాబాద్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల కోసం దక్షిణ మధ్య రైల్వే డిజిటల్ లైఫ్‌సర్టిఫికేట్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. పెన్షనర్లకు పెన్షన్ కొనసాగించేందుకు యేటా నవంబరు నెలలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్‌అండ్ పెన్షనర్ల సంక్షేమశాఖ (డి డిపార్ట్మెంట్ ఆఫ్ పెన్షన్‌అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్) యూఐడీఏఐ, -ఎంఈఐటీవై సహకారంతో 73 లక్షల మంది కేంద్రప్రభుత్వ పెన్షనర్ల "ఈజ్ ఆఫ్ లివింగ్"ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రారంభించినట్టు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో పెన్షన్‌దారులు ఫిజికల్ వెరిఫికేషన్ కోసం పెన్షన్ పంపిణీ కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరం ఉండదని, దీంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియకు భద్రతా అంశాన్ని జోడించడం వల్ల మోసపూరిత క్లెయిమ్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివరించారు.

హెయిర్ స్టైల్‌పై క్రేజ్

- సెలూన్లకు పెరుగుతున్న గిరాకీ
- నెలకు వేల రూపాయలు వెచ్చిస్తున్న యువత





అల్వాల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాలానికి అనుగణంగా యువత ఫ్యాషన్‌పై మరింతగా దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా హెయిర్ కటింగ్ విషయంలో యువతీయువకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నెలకోమాదిరిగా హెయిర్ కటింగ్, షేవింగ్ చేయించుకుంటూ వేల రూపాయలను వెచ్చిస్తున్నారు. దీంతో కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేసిన సెలూన్‌లకు విపరీతమైన గిరాకీ పెరిగింది. సెలూన్‌ల యజమానులు ఒక్కో హెయిర్ స్టైయిల్‌కు రూ.100 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు.

షేవింగ్ స్టైల్స్

ఫ్రెంచ్, క్రిస్టియన్, ముస్టేచ్ స్టైల్, జాక్‌మన్, చిన్ తదితర పేర్లతో షేవింగ్ చేస్తున్నారు. సెలూన్‌లకు వచ్చే వినియోగదారుడి ముఖ కవళికను బట్టి కూడా షేవింగ్ చేస్తారు.

విభిన్న సెలూన్‌లు

నగరంలో వివిధ రకాల విభిన్న హెయిర్ సెలూన్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. మామూలు హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల నుంచి మోడ్రన్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల వరకు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా జావేద్ హబీబ్, నేచురల్స్, లోరియల్స్, గ్రీన్ ట్రెండ్స్, లాక్మే హెయిర్ డ్రెస్సింగ్స్ ఉన్నాయి. హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లో ఐజీన్(పరిశుభ్రత) పాటించడంతో పాటు డిస్పోజబుల్ కత్తెరను(ఒకరికి కటింగ్ చేసిన అనంతరం వాటిని పడేస్తారు) వాడతారు. యూవీ(అతినీలలోహిత) కిరణాలతో కూడిన మిషన్‌లలో కటింగ్, షేవింగ్‌లకు సంబంధించిన కిట్‌లను ఉంచుతారు. దీంతో వాటిలో ఉన్న క్రిమికీటకాలు నశిస్తాయి. కరోనా వచ్చినప్పటి నుంచి యువత ఈ తరహా సెలూన్‌లకు వెళ్లడానికి ప్రాధాన్యమిస్తున్నారు.



కటింగ్‌లు

మస్కులైన్ ఎయిర్ స్టైల్, షార్ట్‌స్పికి ఎయిర్ స్టైల్, స్మూత్‌స్పికి, పంక్, షార్ట్‌టోప్పి, లాంగ్ హెయిర్ కట్స్, షోల్డర్ లెంత్ హెయిర్, క్యాజువల్ లాంగ్ హెయిర్ స్టైల్, మీడియం లెంత్ లాంగ్ హెయిర్ స్టైల్, బ్యాక్ హెయిర్ స్టైల్, ఫార్వర్డ్ ఫారెన్ హెయిర్ స్టైల్‌తో పాటు వివిధ రకాల కటింగ్‌ల కోసం యువత అత్యాధునిక హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లను ఆశ్రయిస్తున్నారు. కేశ సంరక్షణతోపాటు కేశాలను అందంగా మలిచే విధంగా సెలూన్‌ల యజమానులు సైతం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. సర్టిఫికెట్ ఉన్న హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లకే యువత ఎక్కువగా వెళ్తున్నారు. కొన్ని కటింగ్ షాపులకు అపాయింట్‌మెంట్ తీసుకుని మరీ వెళ్తున్నారు. దీన్ని బట్టి ఫ్యాషన్‌పై పెరుగుతున్న ఆదరణను అర్థం చేసుకోవచ్చు.

ఫేషియల్స్

ఒకప్పుడు ఫేషియల్స్ మహిళలు మాత్రమే చేయించుకునే వారు. కాలక్రమేణా మహిళలతో పాటు మగవారు సైతం ఫేషియల్స్ చేయించుకుంటున్నారు. ధర ఒక్కో సెలూన్‌లో ఒక్కో విధంగా ఉంటుంది. మామూలు సెలూన్‌లో రూ.300 నుంచి రూ.1000 ఉండగా, కార్పొరేటర్ తరహాలో ఉన్న సెలూన్‌లలో రూ.1500 నుంచి రూ.3000 వరకు ఉంటుంది. ఫేషియల్స్‌లో ప్రధానంగా గోల్డ్, సిల్వర్, ఫ్రూట్, హనీ ఫేషియల్, వైన్ ఫేషియల్ వంటి వివిధ రకాల ఫేషియల్స్ అందుబాటులో ఉన్నాయి. శరీరతత్వాన్ని బట్టి కూడా ఫేషియల్ చేస్తారు.



అభిరుచికి తగ్గట్టుగా కటింగ్



వెరైటీ హెయిర్ స్టైల్‌కే ప్రస్తుతం యువత మొగ్గు చూపుతున్నారు. అభిమాన హీరో, క్రికెట్ ప్లేయర్‌ల మాదిరిగా కటింగ్‌లు చేయమని సెలూన్‌లకు వస్తుంటారు. వారి అబిరుచికి తగ్గట్టుగా కటింగ్ చేస్తాం. ముఖ్యంగా మహిళలు, యువతీయువకుల కోసం శిక్షణ పొందిన వారితో పలు రకాల కటింగ్‌లను చేస్తాం. గంటల కొద్దీ సెలూన్‌లో కూర్చొని తమ అందాలకు మెరుగులు దిద్దుకుని వెళ్తుంటారు.

- సందీప్, జావేద్ హబీబ్ ఎండీ

పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక డ్రైవ్

● సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి



ఇంటర్వ్యూ

గచ్చిబౌలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు జీహెచ్‌ఎంసీ నిరంతరం కృషి చేస్తుంది. చెత్తాచెదారం, దోమల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని శేరిలింగంపల్లి సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజారోగ్యపరిరక్షణకు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పర్యవేక్షణలో తాము పనిచేస్తున్నామని దాదాపు 38 వేల టన్నుల చెత్తను సేకరించి తరలిస్తున్నామని ఆయన తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణలో తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, తడిపొడి చెత్త తరలింపులో ప్రత్యేక శ్రద్ధ కనుబరుస్తున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణలో నిత్యం సూపర్‌వైజర్లు, సిబ్బంది పనితీరును తాము పరిశీలిస్తామన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆంధ్రజ్యోతి ఆయనతో ఇంటర్వ్యూలో మరిన్ని వివరాలు పంచుకుంది.

పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందన్న ఫిర్యాదులపై మీరేమంటారు?

గతంలో ఈ సమస్య ఉండేది. ప్రస్తుత ఆ సమస్య లేదు. జడ్సీ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చెత్తను తొలగించాం

వారాంతపు సంతల్లో చెత్తను సక్రమంగా తరలిస్తున్నారా?

ప్రతి ప్రాంతంలో సంతలు జరుగుతున్నాయి. సంత నిర్వహించిన మరుసటి రోజే సిబ్బంది వ్యర్థాలు, చెత్తను తరలిస్తున్నారు.

పారిశుధ్య కార్మికులు తక్కువగా ఉన్నారు కదా, రోజువారి పారిశుధ్య కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారు?

కార్మికుల సంఖ్య తక్కువ ఉన్నమాట వాస్తమే. కానీ ఉన్న కార్మికులతోనే వారికి శిక్షణ ఇచ్చి నిరంతర పర్యవేక్షణతో అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు సహకరించి చెత్తను పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలి.

తడిపొడి చెత్తను వేరుగా సేకరిస్తున్నారా?

ప్రజలకు పలుమార్లు అవగాహన కల్పించాం. సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడిపొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని ప్రత్యేక డస్ట్‌బిన్‌లు ఇచ్చాం. ప్రజలు తడిపొడి చెత్తను వేరుచేస్తున్నారు.

సర్కిల్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చెత్త నిర్మూలన జరగడం లేదు. పాపిరెడ్డికాలనీ, గోపీనగర్‌లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి?

గతంలో ఈ పరిస్థితి ఉండేది. బీహెచ్‌ఈఎల్ ఎంఐజీ, పాపిరెడ్డికాలనీ ప్రాంతాల్లో చెత్తకుప్పలు ఉండేవి. నిరంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చెత్తను పూర్తిగా తరలించాం. ప్రస్తుతం చెత్త సమస్య లేదు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ముఖ్యంగా వర్షాకాలంలో ఇంటింటికి వెళ్లి వర్షపునీరు నిల్వవుండకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బంది, ప్రత్యేక టీం చర్యలు తీసుకుంటున్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.



కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాలుస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



తన వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే వారితో కలిసి టపాసులు కాలుస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



లక్ష్మీపూజలు నిర్వహిస్తున్న భక్తులు, అర్చకులు

అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. క్రాకర్స్ కాల్చి సరదాగా గడిపారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి ప్రజల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

● దీపావళి పండగ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కార్పొరేటర్లు వెంకటేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ నాయకులు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, సంజీవరెడ్డి, చంద్రకాంత్‌రావు, పోశెట్టిగౌడ్ తదితరులు ఉన్నారు.

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దీపావళి పండుగను కుటుంబ సభ్యులు, తన వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే వారితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా సరదాగా క్రాకర్స్‌కాల్చి సరదాగా గడిపారు. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టెలికాంనగర్‌లో..

రాయదుర్గం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగ పురస్కరించుకుని గచ్చిబౌలి టెలికాంనగర్‌లో దత్తసాయి ఆలయంలో దీపావళి వేడుకలు ఆలయ ధర్మకర్త ధర్మగారి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. పూజల్లో పరిసర కాలనీల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.



టెలికాంనగర్ సాయిదత్త గణపతి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ధర్మకర్త ధర్మగారి రవీందర్‌రెడ్డి

ఆలయాల్లో లక్ష్మీపూజలు

భెల్‌కాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సంబరాలు భెల్‌టౌన్‌షిప్, ఎంఐజి కాలనీ పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. భెల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్, ఎల్‌ఐజీ తదితర ప్రాంతాల్లో పండుగ సందడి సంతరించుకుంది. చిన్నారులు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కాగానే ఉత్సాహంగా బాణసంచా కాల్చారు.

వైభవంగా స్వాతి పూజలు

భెల్‌కాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆశ్వయుజ మాసం.. స్వాతీ నక్షత్రం సందర్భంగా శుక్రవారం లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు బార్గవ్ ఆధ్వర్యంలో నృసింహస్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలోని లక్ష్మీనరసింహ స్వామి అంతరాలయంలో ఉదయం 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు, ఫల రసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, శ్రీసుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం స్వామి వారి దివ్య కల్యాణం కనులపండువగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మూలవిగ్రహానికి పంచామృతాభిషేకం చేసిన అర్చకులు

● వరద నీరు తొలగింపు



మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని 100 అడుగుల రోడ్డు అండర్‌పాస్, కొత్తగూడ- కొండాపూర్ మార్గంలో టయోట షోరూం ఎదురుగా రోడ్డుపై భారీగా నిలిచిన వరద నీటిని మోటార్ పంపులతో తొలగిస్తున్న డీఆర్ఎఫ్ బృందం

పెన్షనర్ల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్

హైదరాబాద్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల కోసం దక్షిణ మధ్య రైల్వే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. పెన్షనర్లకు పెన్షన్ కొనసాగించేందుకు యేటా నవంబరు నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమశాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్) యూఐడీఏఐ, -ఎంఈటీవై సహకారంతో 73 లక్షల మంది కేంద్రప్రభుత్వ పెన్షనర్ల "ఈజ్ ఆఫ్ లివింగ్"ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రారంభించినట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో పెన్షన్‌దారులు ఫిజికల్ వెరిఫికేషన్ కోసం పెన్షన్ పంపిణీ కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరం ఉండదని, దీంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియకు భద్రతా అంశాన్ని జోడించడంతో మోసపూరిత క్లెయిమ్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివరించారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి సహకారం అందించాలి



క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కిరణ్‌కుమార్‌ని కలిసిన విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం సభ్యులు

భెల్‌కాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ.. విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి సహకారం అందించాలని పటాన్‌చెరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ప్రతినిధులు హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ ఎం.కిరణ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు కంచర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్, పటాన్‌చెరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తిచారి, సంఘం సభ్యులు రాజేందర్ చారి, సాయి వెంకట హర్షచారి తదితరులు ఏసీపీని కలిసి విశ్వకర్మ సంఘం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. విశ్వబ్రాహ్మణ ఐక్యతకు సహకారం అందించాలని కోరారు.



నియామక పత్రం అందుకుంటున్న బుచ్చిరెడ్డి

టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా బుచ్చిరెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, తారానగర్‌కు చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శుక్ర వారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ఎంపీ విశ్వేశ్వర రెడ్డి, రవికుమార్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టిఫిన్ సెంటర్ వద్ద మృతదేహం

చందానగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని ఓ యాచకుడు మృతిచెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం నల్లగండ్లలో కృష్ణా టిఫిన్ సెంటర్ వద్ద చనిపో యిన యాచకుడిని టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు వయస్సు సుమారు 65 వరకు ఉంటుందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురు

రాయదుర్గం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఔటర్ రింగ్‌రోడ్డుపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పాతబస్తీకి చెందిన మహ్మద్ అబ్దుల్ రెహమాన్ తన స్నేహితులు హసీం అహ్మద్‌ఖాన్, సయ్యద్ మహ్మద్ మసూద్, షేక్ సూఫియాన్ అలీ, ఎండీ ఇబ్రహీం, సయ్యద్ సైఫ్ కలిసి ఓల్డ్ సిటీ నుంచి సంగారెడ్డికి ఇన్నోవా కారులతో సాయంత్రం బయలుదేరారు. ఇన్నోవా కారు వట్టినాగులపల్లి ప్రాంతానికి రాగానే సాయంత్రం 6.30 గంటల సమయంలో కారు వెనుక టైర్ పగిలిపోవడంతో బలంగా డివైడర్‌ను ఢీ కొట్టింది.

దీంతో కారు పూర్తిగా ధ్వంసమై కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. వారిని స్థానికులు నల్లగండ్లలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అబ్దుల్ రెహమాన్(23) అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మీగత వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సభ్యత్వాలు అందజేస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు రవికుమార్

టీడీపీ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎన్టీఆర్ విగ్రహం సాయిగణేష్ సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. వంద రూపాయాలతో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమ కల్పించడం జరుగుతుందని పార్టీ సీనియర్ నాయకుడు కొడాలి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను ఇప్పుడున్న ప్రభుత్వాలు రద్దు చేస్తున్నాయని, దీనిపై పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మనోచారి, రాజుగౌడ్, దావీద్, రాములు, కృష్ణచారి, ఉమాదేవి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రవికుమార్‌యాదవ్, నాయకులు

మిత్రహిల్స్ పార్కును అందుబాటులోకి తేవాలి

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మిత్రహిల్స్ సర్వే నంబర్ 65లో ఉన్న పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి రాసిన వినతిపత్రాన్ని ఆయన స్థానికులతో కలిసి హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్‌కు శుక్రవారం అందజేశారు. పార్కు చుట్టు విషసర్పాలు తిరుగుతున్నాయని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, పార్కులో సదుపాయాలు కల్పించాలని, 800 మంది అపార్ట్‌మెంట్ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, పార్కును బాగు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీతారామ రాజు, భరత్‌కుమార్, సుబ్బారావు, సుధాకర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రం అందజేత

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌కు చెందిన నాగమ్మ అత్యవసర వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఆమెకు మంజూరైన రూ.1.50 లక్షల పత్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆమె కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెయిర్ స్టైల్‌పై క్రేజ్

● సెలూన్లకు పెరుగుతున్న గిరాకీ

● నెలకు వేల రూపాయలను వెచ్చిస్తున్న యువత





అల్వాల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాలానికి అనుగణంగా యువత ఫ్యాషన్‌పై మరింతగా దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా హెయిర్ కటింగ్ విషయంలో యువతీయువకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నెలకోమాదిరిగా హెయిర్ కటింగ్, షేవింగ్ చేయించుకుంటూ వేల రూపాయలను వెచ్చిస్తున్నారు. దీంతో కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేసిన సెలూన్‌లకు విపరీతమైన గిరాకీ పెరిగింది. సెలూన్‌ల యజమానులు ఒక్కో హెయిర్ స్టైయిల్‌కు రూ.100 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు.

షేవింగ్ స్టైల్స్

షేవింగ్ విషయంలో ఫ్రెంచ్, క్రిస్టియన్, మస్టేచ్ స్టైల్, జాక్‌మన్, చిన్ తదితర పేర్లతో షేవింగ్ చేస్తున్నారు. సెలూన్‌లకు వచ్చే వినియోగదారుడి ముఖ కవళికను బట్టి కూడా షేవింగ్ చేస్తారు.

నగరంలో విభిన్న సెలూన్‌లు

నగరంలో విభిన్న హెయిర్ సెలూన్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. మామూలు హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల నుంచి మోడ్రన్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల వరకు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా జావేద్ హబీబ్, నేచురల్స్, లోరియల్స్, గ్రీన్ ట్రెండ్స్, లాక్మే హెయిర్ డ్రెస్సింగ్స్ ఉన్నాయి. హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లో ఐజీన్(పరిశుభ్రత) పాటించడంతో పాటు డిస్పోజబుల్ కత్తెరను(ఒకరికి కటింగ్ చేసిన అనంతరం వాటిని పడేస్తారు) వాడతారు. యూవీ(అతినీలలోహిత) కిరణాలతో కూడిన మిషన్‌లలో కటింగ్, షేవింగ్‌లకు సంబంధించిన కిట్‌లను ఉంచుతారు. దీంతో వాటిలో ఉన్న క్రిమికీటకాలు నశిస్తాయి. కరోనా వచ్చినప్పటి నుంచి యువత ఈ తరహా సెలూన్‌లకు వెళ్లడానికి ప్రాధాన్యమిస్తున్నారు.




కటింగ్‌లు

మస్క్‌లైన్ ఎయిర్ స్టైల్, షార్ట్‌స్పికి ఎయిర్ స్టైల్, స్మూత్‌స్పికి, పంక్, షార్ట్‌టోప్పి, లాంగ్ హెయిర్ కట్స్, షోల్డర్ లెంత్ హెయిర్, క్యాజువల్ లాంగ్ హెయిర్ స్టైల్, మీడియం లెంత్ లాంగ్ హెయిర్ స్టైల్, బ్యాక్ హెయిర్ స్టైల్, ఫార్వర్డ్ ఫారెన్ హెయిర్ స్టైల్‌తో పాటు వివిధ రకాల కటింగ్‌ల కోసం యువత అత్యాధునిక హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లను ఆశ్రయిస్తున్నారు. కేశ సంరక్షణతోపాటు కేశాలను అందంగా మలిచే విధంగా సెలూన్‌ల యజమానులు సైతం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. సర్టిఫికెట్ ఉన్న హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లకే యువత ఎక్కువగా వెళ్తున్నారు. కొన్ని కటింగ్ షాపులకు అపాయింట్‌మెంట్ తీసుకుని మరీ వెళ్తున్నారు. దీన్ని బట్టి ఫ్యాషన్‌పై పెరుగుతున్న ఆదరణను అర్థం చేసుకోవచ్చు.

ఫేషియల్స్

ఒకప్పుడు ఫేషియల్స్ మహిళలు మాత్రమే చేయించుకునే వారు. కాలక్రమేణా మహిళలతో పాటు మగవారు సైతం ఫేషియల్స్ చేయించుకుంటున్నారు. ధర ఒక్కో సెలూన్‌లో ఒక్కో విధంగా ఉంటుంది. మామూలు సెలూన్‌లో రూ.300 నుంచి రూ.1000 ఉండగా, కార్పొరేటర్ తరహాలో ఉన్న సెలూన్‌లలో రూ.1500 నుంచి రూ.3000 వరకు ఉంటుంది. ఫేషియల్స్‌లో ప్రధానంగా గోల్డ్, సిల్వర్, ఫ్రూట్, హనీ ఫేషియల్, వైన్ ఫేషియల్ వంటి వివిధ రకాల ఫేషియల్స్ అందుబాటులో ఉన్నాయి. శరీరతత్వాన్ని బట్టి కూడా ఫేషియల్ చేస్తారు.



అభిరుచికి తగ్గట్టుగా కటింగ్



వెరైటీ హెయిర్ స్టైల్‌కే ప్రస్తుతం యువత మొగ్గు చూపుతున్నారు. అభిమాన హీరో, క్రికెట్ ప్లేయర్‌ల మాదిరిగా కటింగ్‌లు చేయమని సెలూన్‌లకు వస్తుంటారు. వారి అభిరుచికి తగ్గట్టుగా కటింగ్ చేస్తాం. ముఖ్యంగా మహిళలు, యవతీయువకుల కోసం శిక్షణ పొందిన వారితో పలు రకాల కటింగ్‌లను చేస్తాం. గంటల కొద్దీ సెలూన్‌లో కూర్చొని తమ అందాలకు మెరుగులు దిద్దుకుని వెళ్తుంటారు.

- సందీప్, జావేద్ హబీబ్ ఎండీ

ఐదేళ్లుగా ఇన్‌చార్జి టీపీవోలే!

శాశ్వత అధికారి లేకపోవడంతో పేరుకుపోతున్న దరఖాస్తులు



కొంపెల్లి మున్సిపాలిటీ కార్యాలయం

పేట్‌బషీరాబాద్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శివారు మున్సిపాలిటీలు ఏర్పడి ఐదేళ్లు అవుతున్నది. 18 వార్డులతో రెండు గ్రామాలు దూలపల్లి, కొంపెల్లిని కలిపి కొంపెల్లి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. అయినా పర్మినెంట్ టౌన్ ప్లానింగ్ అధికారుల(టీపీవో)ను ప్రభుత్వం నియమించలేదు. దాంతో ఐదేళ్ల నుంచి ఇంకా ఇన్‌చార్జీల పాలనే కొనసాగుతుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రజలు వారి సమస్యలను చెప్పుకునేందుకు శాశ్వత టౌన్‌ప్లానింగ్ అధికారి లేక పోవడంతో వారు ఇచ్చిన అర్జీలు కార్యాలయంలో పేరుకు పోతున్నాయి. మున్సిపాలిటీ ఏర్పడిన ఐదేళ్ల కాలంలో ఇప్పటి వరకు ఇన్‌చార్జి టీపీఓలు నలుగురు మారారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న టీపీవో కూడా ఇన్‌చార్జినే. అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీకి పర్మినెంట్ అధికారిని ఎప్పుడు నియమిస్తారని ప్రజలు, అధికారులు ఎదురు చూస్తున్నారు. ఇంటి నిర్మాణాల కోసం ఇన్‌చార్జి అధికారికి పెట్టుకొన్న దరఖాస్తులు కుప్పలు, తెప్పలుగా పేరుకు పోతున్నాయి. రోజూ ఇంటి నిర్మాణదారులు కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా శాశ్వత అధికారి లేకపోవడంతో ఇళ్ల పర్మిషన్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌చార్జి అధికారి వారంలో ఒక్క రోజు కార్యాలయానికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు పోతాడో తెలియని పరిస్థితి.

18 వార్డులతో కొంపెల్లి మున్సిపాలిటీ

18 వార్డులతో రెండు గ్రామాలు దూలపల్లి, కొంపెల్లిని కలిపి కొంపెల్లి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి ఇన్‌చార్జ్ టీపీవోగా సంవత్సర కాలం సాయిబాబా పనిచేశారు. అనంతరం రాధాకృష్ణారెడ్డి ఒకటిన్నర సంవత్సరాలు, షేక్ అలీపాషా సంవత్సరం, స్రవంతి ఎనిమిది నెలల ఇన్‌చార్జి టీపీవోలుగా పనిచేశారు. ప్రస్తుతం రాజీవ్‌రెడ్డి ఇన్‌చార్జ్ టీపీవోగా కొనసాగుతున్నారు. మరో నాలుగు నెలల్లో కొంపల్లి మున్సిపాలిటీ ఏర్పాటు చేసి ఐదేళ్ల పూర్తి చేసుకోనుంది. ఐదుళ్ల అవుతున్నా టౌన్‌ప్లానింగ్ విభాగంలో పర్మినెంట్ అధికారిని నియామకంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొంపెల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగానికి పర్మినెంట్ టీపీవోను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.



షాపూర్‌నగర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళి

భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. నిజాంపేట్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి, జంటసర్కిళ్ల పరిధిలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భౌరంపేట గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు జీవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



భౌరంపేట గ్రామ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జీవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు

జోన్‌బృందం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి)

దుండిగల్‌లో సమగ్ర ఇంటింటి సర్వే ప్రారంభం

దుండిగల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసమగ్ర సర్వేను దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యానారాయణ, స్పెషల్ ఆఫీసర్ బాబూ మోజెస్ శుక్రవారం ప్రారంభించారు. మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇంటింటికీ సమగ్ర సర్వేను చేపడుతున్నామని అధికారులు తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీని 239 బ్లాకులుగా విభజించినట్టు తెలిపారు. ఒక్కో బ్లాక్‌లో 10 మంది ఎన్యుమరేటర్లు, ఒక సూజర్‌వైజర్ ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాక్‌లకు వెళ్లి సర్వే చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం సమగ్ర కుటుంబ సర్వే స్టికర్‌ను ఇంటికి అంటించారు. మొదటి రోజు సర్వేలో మున్సిపల్ మేనేజర్ సునంద, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న కమిషనర్ సత్యనారాయణ, ప్రత్యేక అధికారి బాబూ మోజెస్

కులగణన, సమగ్ర సర్వేపై సన్నాహక సమావేశం

దుండిగల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కుల గణన, సమగ్ర సర్వేపై మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కులగణన, సమగ్రసర్వే విషయం లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, సర్వే పూర్తి చేసేందుకు సహకరించాలని హరివర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్, అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, నక్కా ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన హరివర్ధన్‌రెడ్డి

కోటి దీపోత్సవానికి ఆహ్వానం



ఎమ్మెల్యే వివేకానంద్‌తో ఆలయ కమిటీ సభ్యులు

గాజులరామారం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కోటి దీపోత్సవానికి భక్తులు తరలి వచ్చి నీలకంఠుడి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్, భారత్‌పెట్రోల్ బంక్ పక్కన ఈనెల 2 నుంచి 6వరకు శ్రీనకిలేశ్వేరి సిద్ధిపీఠం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి ఆహ్వానపత్రిక అంజేశారు.

కురిసిన వర్షం.. ఇబ్బందుల్లో వాహనదారులు

నిజాంపేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వాస్తవంగా ప్రతీ యేడాది దీపావళి పండుగ రోజు వర్షం కురుస్తుండేది. ఈ యేడాది పండుగ మరుసటి రోజు వర్షం కురవడం విశేషం.



సూరారంలో తడుచుకుంటూ వెళ్తున్న ప్రజలు

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- మల్లంపేట గ్రామంలో అనుమతుల్లేకుండా అదనపు అంతస్తులు
- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు
- అడ్డుకోవాలంటున్న స్థానికులు

దుండిగల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో యథేచ్ఛగా అక్రమనిర్మాణాలు కొనసాగుతున్నాయి. మల్లంపేట గ్రామంలో ఉన్న ఐదు వార్డుల్లో ప్రభుత్వ అనుమతుల్లేకుండా కొంతమంది అదనపు అంతస్తులతో భవనాలు నిర్మిస్తున్నారు. గతంలో తనిఖీలు చేపట్టిన మున్సిపల్ అధికారులు ఈ అక్రమ భవనాలను గుర్తించి కూల్చివేశారు. అయినా మరుసటి రోజు నుంచి యాధావిధిగా కొందరు ఇళ్ల నిర్మాణాలు చేస్తూనే ఉన్నారు. అక్రమ నిర్మాణాలపై నిఘా ఉంచి, ఎప్పటికప్పుడు వాటిని అడ్డుకోవడంతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలపై వార్తా పత్రికల్లో, మీడియాలో వచ్చినప్పుడు మాత్రమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అనంతరం గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గతంలో దుండిగల్ మున్సిపాలిటీకి కొన్నేళ్లుగా పర్మినెంట్‌గా టౌన్‌ప్లానింగ్ అధికారులు లేరు. అప్పట్లోనే అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ప్రస్తుతం టౌన్‌ప్లానింగ్ అధికారులు ఉన్నా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని వారంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మల్లంపేట గ్రామం మొత్తం అక్రమ నిర్మాణ భవనాలతోనే ఉంటుందని. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, నిర్మాణదారులకు సహకరిస్తున్న, టౌన్‌ప్లానింగ్ చైర్మన్‌లపై నిఘా ఉంచి, సకాలంలో చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కూలుస్తున్నా మారడం లేదు

మల్లంపేటలోని ఐదు వార్డులను నాలుగేళ్ల క్రితం నూతనంగా ఏర్పడిన దుండిగల్ మున్సిపాలిటీలో కలిపారు. అయినా గ్రామ పంచాయితీ పేరుతోనే అనుమతులు తీసుకుని అక్రమంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ అధికారులు అప్పడప్పుడు అక్రమ నిర్మాణాలను కూలుస్తున్నారు. అయినా పరిస్థితిలో మార్పు మాత్రం రావడం లేదు. అందుకు స్థానికంగా పనిచేస్తున్న చైర్మన్‌ల నిర్లక్ష్యమే కారణం. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలి

- అతీష్‌బాబు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి



మల్లంపేటలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

ఘనంగా దీపావళి వేడుకలు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. యువత వీధులు, చౌరస్తాల్లో టపాసులు కాల్చుతూ సందడి చేశారు. **జోన్‌బృందం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి)**



అపురూపాకాలనీలో క్రాకర్లు కాల్చుతున్న మహిళలు



రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి



సాయిబాబానగర్ చౌరస్తా వద్ద టపాసులను కాల్చుతున్న యువకులు



ట్రోఫీ ఆవిష్కరిస్తున్న జిష్ణుదేవ్

గోల్ఫ్ ఆడిన గవర్నర్ జిష్ణుదేవ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (టీపీజీఎల్) ట్రోఫీని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆవిష్కరించారు. శుక్రవారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ కోర్సులో జరిగిన ఈ లీగ్ ప్రారంభోత్సవానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొద్దిసేపు సరదాగా గోల్ఫ్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గోల్ఫ్ ట్రోఫీ తెలంగాణ ప్రాచీన వారసత్వానికి ప్రతీకగా ఉందని నిర్వాహకులకు కితాబు ఇచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలాన్ని సుందరీకరించి అద్భుతంగా గోల్ఫ్ లీగ్‌ను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లీగ్‌లో పాల్గొంటున్న 16 జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నుంచి నవంబరు 30వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

పెన్షనర్ల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్

హైదరాబాద్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల కోసం దక్షిణ మధ్య రైల్వే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. పెన్షనర్లకు పెన్షన్ కొనసాగించేందుకు యేటా నవంబరు నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమశాఖ (డీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్) యూఐడీఏఐ, ఎంఈటీవై సహకారంతో 73 లక్షల మంది కేంద్రప్రభుత్వ పెన్షనర్ల "ఈజ్ ఆఫ్ లివింగ్"ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రారంభించినట్టు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెన్షన్‌దారులు ఫిజికల్ వెరిఫికేషన్ కోసం పెన్షన్ పంపిణీ కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరం ఉండదని, దీంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియకు భద్రతా అంశాన్ని జోడించడం వల్ల మోసపూరిత క్లెయిమ్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధికారులు వివరించారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో రిథిమకు రెండు స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): నగరానికి చెందిన యువ పవర్‌లిఫ్టర్ గంగపుత్ర రిథిమ ప్రపంచ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. శంషాబాద్‌లో రెండ్రోజుల పాటు జరిగిన జాతీయ డబ్ల్యూపీసీ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో రిథిమ రెండు స్వర్ణాలు కొల్లగొట్టింది. విద్యానగర్‌కు చెందిన రిథిమ, సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల విద్యార్థి. జాతీయ పోటీల్లో రిథిమ డెడ్‌లిఫ్ట్‌లో 140 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 62.5 కిలోల బరువెత్తి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. మొత్తంగా ఆమె రెండు విభాగాల్లోనూ కలిపి 202.5 కిలోల బరువెత్తింది. రిథిమను తెలంగాణ డబ్ల్యూపీసీ పవర్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షురాలు ఇంటూరి రేఖ, కోచ్ విక్రమ్ అభినందించారు.



పతకం, సర్టిఫికెట్ అందుకుంటున్న రిథిమ

నేటి నుంచి ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

షాపూర్‌నగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారంలోని ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో నేటి నుంచి కార్తీకమాస విశేష పూజలు నిర్వహించనున్నారు. శ్రీస్వస్తి చంద్రమానే క్రోధి నామ సంవత్సరం కార్తీకశుధ్య పాడ్యమిని పురస్కరించుకుని ఈ నెల 2వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు నిత్య పూజలు నిర్వహించనున్నారు. నెల రోజులపాటు ఆలయంలో నిత్యం అభిషేకాలు అర్చనలు, సాయంత్రం ఆకాశ దీపారాధన నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.



నిజాంపేట్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి.

- నిజాంపేట్ (ఆంధ్రజ్యోతి)

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఎర్రగడ్డ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి భరత్ నగర్‌లోని శశికళ థియేటర్ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు డీసీఎం ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించామని.. మృతుడిని గుర్తించిన వారు సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో లేదా 8331013246, 94906 78445 నంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ కృష్ణగౌడ్ కోరారు.

హెయిర్ స్టైల్‌పై క్రేజ్

- సెలూన్లకు పెరుగుతున్న గిరాకీ
- నెలకు వేల రూపాయలను వెచ్చిస్తున్న యువత





అల్వాల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాలానికి అనుగుణంగా యువత ఫ్యాషన్‌పై మరింతగా దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా హెయిర్ కటింగ్ విషయంలో యువతీయువకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నెలకోమాదిరిగా హెయిర్ కటింగ్, షేవింగ్ చేయించుకుంటూ వేల రూపాయలను వెచ్చిస్తున్నారు. దీంతో కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేసిన సెలూన్‌లకు విపరీతమైన గిరాకీ పెరిగింది. సెలూన్‌ల యజమానులు ఒక్కో హెయిర్ స్టైయిల్‌కు రూ.100 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు.

షేవింగ్ స్టైల్స్

ఫ్రెంచ్, క్రిస్టియన్, మున్షేచ్ స్టైల్, జాక్‌మన్, చిన్ తదితర పేర్లతో షేవింగ్ చేస్తున్నారు. సెలూన్‌లకు వచ్చే వినియోగదారుడి ముఖ కవళికను బట్టి కూడా షేవింగ్ చేస్తారు.

విభిన్న సెలూన్‌లు

నగరంలో వివిధ రకాల విభిన్న హెయిర్ సెలూన్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. మామూలు హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల నుంచి మోడ్రన్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌ల వరకు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా జావేద్ హబీబ్, నేచురల్స్, లోరియల్స్, గ్రీన్ ట్రెండ్స్, లాక్మే హెయిర్ డ్రెస్సింగ్‌లు ఉన్నాయి. హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లో హైజీన్(పరిశుభ్రత) పాటించడంతో పాటు డిస్పోజబుల్ కత్తెరను(ఒకరికి కటింగ్ చేసిన అనంతరం వాటిని పడేస్తారు) వాడతారు. యూవీ(అతినీలలోహిత) కిరణాలతో కూడిన మిషన్‌లలో కటింగ్, షేవింగ్‌లకు సంబంధించిన కిట్‌లను ఉంచుతారు. దీంతో వాటిలో ఉన్న క్రిమికీటకాలు నశిస్తాయి. కరోనా వచ్చినప్పటి నుంచి యువత ఈ తరహా సెలూన్‌లకు వెళ్లడానికి ప్రాధాన్యమిస్తున్నారు.

కటింగ్‌లు

మస్క్‌లైన్ ఎయిర్ స్టైల్, షార్ట్‌స్పికి ఎయిర్ స్టైల్, స్మూత్‌స్పికి, ఫంక్, షార్ట్‌టోఫ్సీ, లాంగ్ హెయిర్ కట్స్, షోల్డర్ లెంత్ హెయిర్, క్యాజువల్ లాంగ్ హెయిర్ స్టైల్, మీడియం లెంత్ లాంగ్ హెయిర్ స్టైల్, బ్యాక్ హెయిర్ స్టైల్, ఫార్వర్డ్ ఫారెన్ హెయిర్ స్టైల్‌తో పాటు వివిధ రకాల కటింగ్‌ల కోసం యువత అత్యాధునిక హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లను ఆశ్రయిస్తున్నారు. కేశ సంరక్షణతోపాటు కేశాలను అందంగా మలిచే విధంగా సెలూన్‌ల యజమానులు సైతం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. సర్టిఫికెట్ ఉన్న హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్‌లకే యువత ఎక్కువగా వెళ్తున్నారు. కొన్ని కటింగ్ షాపులకు అపాయింట్‌మెంట్ తీసుకుని మరీ వెళ్తున్నారు. దీన్ని బట్టి ఫ్యాషన్‌పై పెరుగుతున్న ఆదరణను అర్థం చేసుకోవచ్చు.



ఫేషియల్స్

ఒకప్పుడు ఫేషియల్స్ మహిళలు మాత్రమే చేయించుకునే వారు. కాలక్రమేణా మహిళలతో పాటు మగవారు సైతం ఫేషియల్స్ చేయించుకుంటున్నారు. ధర ఒక్కో సెలూన్‌లో ఒక్కో విధంగా ఉంటుంది. మామూలు సెలూన్‌లో రూ.300 నుంచి రూ.1000 ఉండగా, కార్పొరేటర్ తరహాలో ఉన్న సెలూన్‌లలో రూ.1500 నుంచి రూ.3000 వరకు ఉంటుంది. ఫేషియల్స్‌లో ప్రధానంగా గోల్డ్, సిల్వర్, ఫ్రూట్, హనీ ఫేషియల్, వైన్ ఫేషియల్ వంటి వివిధ రకాల ఫేషియల్స్ అందుబాటులో ఉన్నాయి. శరీరతత్వాన్ని బట్టి కూడా ఫేషియల్ చేస్తారు.



అభిరుచికి తగ్గట్టుగా ...



వెరైటీ హెయిర్ స్టైల్‌కే ప్రస్తుతం యువత మొగ్గు చూపుతున్నారు. అభిమాన హీరో, క్రికెట్ ప్లేయర్‌ల మాదిరిగా కటింగ్‌లు చేయమని సెలూన్‌లకు వస్తుంటారు. వారి అభిరుచికి తగ్గట్టుగా కటింగ్ చేస్తాం. ముఖ్యంగా మహిళలు, యువతీయువకుల కోసం శిక్షణ పొందిన వారితో పలు రకాల కటింగ్‌లను చేస్తాం. గంటల కొద్దీ సెలూన్‌లో కూర్చొని తమ అందాలకు మెరుగులు దిద్దుకుని వెళ్తుంటారు.

- సందీప్, జావేద్ హబీబ్ ఎండీ